# బాధితులు గోపాల్, హక్కుల చేవ్రాలు

■ తెలకపల్లి రవి

బాధితుల హక్కుల కోసం ఎలుగెత్తి పోరాడిన బాలగోపాల్ హఠాన్మరణం పట్ల అందరిలో నిజమైన విచారం వ్యక్తం కావట సహజమే. ఏ ప్రసిద్ధ కమ్యూనిస్టు నేతలకు కూడా ఇంత విస్తృతమైన ప్రాధాన్యత లభించలేదని పత్రికారంగంలోనూ ప్రజా ఉద్యమాలతోనైె సంబంధం ఉన్న వ్యక్తిగా చెప్పగలను. మారిన మీడియా వాతావరణం ఇందుకు కారణం కావచ్చు. బాలగోపాల్ మహాత్మాగాంధీ స్థాయి మనిషి అని, గణితంలో నోబుల్ బహుమానానికి అరుదైన మేధావి అని కూడా రాశారు. ఆయన ప్రధానంగా ఏ రాజకీయాలతోనైతే విభేదించి స్వంత వేదికను ఏర్పాటు చేసుకున్నారో వారు కూడా విశేషంగా కొనియాడారు. అంతకుముందు ఆయన దారి తప్పుతాడని అనుమానించన వారు ఆయన తమ ఆందోళనలు పొరబాటని నిరూపించినట్లు ఒప్పుకున్నారు. ఆయనకు వ్యక్తిగతంగా సన్నిహితులైన మేధావులు, పాత్రికేయులు తన వ్యక్తిగత నిరాడంబరత్వాన్ని నిపుణతను నిశితత్వాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయనకు నివాళర్పించడానికి వెళ్ళినపుడు ఆ తర్వాత అన్ని స్రవంతులకు చెందిన ప్రగతిశీలుల్లోనే గాక ప్రజాస్వామికంగా రాజకీయ వర్గాలన్నిటిలోనూ గౌరవ ప్రదమైన సంతాపాన్ని గమనించాను.

బాలగోపాల్‌తో స్నేహ సాహిత్యాలు లేకపోయినా విస్తృతమైన ఏ భిన్నమైన ఆయన కషిని ఎవరూ గమనించకుండా ఉండలేరు. మేధావులుగా ముద్ర వేసుకున్న చాలామందిలో కనిపించని సారూప్యతం ఎపుడైనాఎక్కడైనా జనంలోకి దూసుకువెళ్లే ఆచరణాత్మకత. శ్రమదమాదులను లెక్కపెట్టని కార్యనిబద్ధత విషయాల లోతుల్లోకి వెళ్లగల అధ్యయన శీలత బాలగోపాల్‌లో చూడగలుగుతాము. రాళ్లపల్లి అనంతక్రష్ణశర్మ మనవుడుగానూ గణితశాస్త్రంలో పిహెచ్‌డి పట్టా పొందిన ఉన్నత విద్యావంతుడిగా ఆయన ఈ మార్గాన్ని ఎంచుకోవడం చివరి వరకూ నిలబడటం నేటి పరిస్థితుల్లో కొందరిని ఆశ్చర్యం కలిగించవచ్చు. కాని ఆది నుంచి కమ్యూనిస్టు భావజాలంతో ప్రభావితులైన వారెందరో ఉన్నది కేవలం పచ్చిపీడితుల పక్షాన నిలబడ్డారని గుర్తుంచుకోవాలి. ఇన్ని జోహారుల మధ్యనా కొందరు వారి వారి సామాజిక ప్రాపంచిక నేపథ్యాలను అనర్హతలుగా చిత్రించచూడటం బాధాకరమైన విషయం. ఇదే పత్రికలో బాలగోపాల్ గురించి వచ్చిన ఒక వ్యాసంలో సామాజిక కోణం నుంచి వ్యక్తిగత కణం నుంచి అనేక అసందర్భ వ్యాఖ్యలు, ఆశాస్త్రీయ విశ్లేషణలు కనిపించాయి. తమ స్వంత వాదనలను ముందుకు తేవడానికి ఒక శ్రద్ధాంజలి వంటి సందర్భాన్ని వాడుకోవడం అవసరమా?

వాటిని అలా ఉంచి బాలగోపాల్ కృషి దగ్గరకు వస్తే ఎన్‌కౌంటర్లను వ్యతిరేకించడంతో మొదలై గన్‌కౌంటర్లను కూడా ఖండించేవరకూ సాగింది. దాదాపు పదేళ్ల కిందట మూడు దశాబ్దాల నగ్జలబరి గురించి వెలువడిన పుస్తకంలో బాలగోపాల్ రాసిన చీకటి కోణాలు అన్న వ్యాసంలో వారి అర్థరహితమైన హత్యాకాండను నిష్కర్షగానే ఎత్తి చూపించారు. ఈ వ్యాసం ప్రాధాన్యతను అప్పట్లోనే గుర్తించి సమీక్షించాను. ఇప్పటికీ ఇలాంటి హత్యాకాండ జరిగినప్పుడల్లా తమకు దాని పూర్తి వివరాలు తెలియనవి, రాజ్యహింసకు ప్రతిస్పందన రావచ్చునని దాటవేసే మేధావులు చాలామంది కనిపిస్తుంటారుగాని, బాలగోపాల్ ఇవన్నీ కాకతాళీయం కాదని స్పష్టంగా ప్రకటించారు. అభ్యుదయం కోసం ఇతరుల ప్రాణం తీసే హక్కు తమకుందని ఏది అభ్యుదయో నిర్ణయించుకునే విజ్ఞత సహితం తమకుందని ప్రకటించుకునే వారిని బోనులో నిలబెట్టి ప్రశ్నించాలి. వీటన్నిటిని సమర్థంగా నక్సలైట్ పార్టీలు చేస్తున్న ప్రయత్నాన్ని ఆ ప్రచారం చేసి పెట్టడమే కర్తవ్యంగా భావించే మేధావులను నిశితంగా విమర్శించారు. ఆ ఉద్యమంతో సన్నిహిత సంబంధం గల వ్యక్తిగా బాలగోపాల్ అనేక నిర్దిష్ట ఉదాహరణలు కూడా తన వ్యాసంలో ఇచ్చారు. ఈ పదేళ్లలో చాలా మార్పులు వచ్చినా విలీనాలు జరిగి మావోయిస్టులుగా పేర్లుమారినా ఈ మౌలిక ధోరణిలో పెద్దగా మార్పు రాలేదు. ఇటీవల లాల్‌గఢ్‌లో కూడా ఈ నగ్నసత్యం నిరూపితమైంది. దానిపైనా బాలగోపాల్ నిశితంగా స్పందించారు. అక్కడ పాలన చేస్తున్న సిపిఎంతో అనేక విషయాల్లో విభేదించినా హత్యాకాండను బుద్ధదేవ్‌పై హత్యా ప్రయత్నాన్ని సూటిగా ఖండించారు. ఆయనకు నివాళులర్పించే సందర్భంలో ఈ ప్రధానాంశానిన మరోసారి మననం చేసుకోవడం సముచితం.

కాశ్మీర్ స్వాతంత్ర్యం వంటి విషయాల్లో బాలగోపాల్ భావాలను ఆమోదించలేదు. కొన్నిసార్లు ఆయన మానవ హక్కుల భావన వద్ద తత్వాన్ని కూడా సందేహాస్పదం చేసినట్టు కనిపించిన మాట కూడా నిజమే. అలాగే ఆయనవ్యక్తిగత వివరాలు, రకరకాల సంస్థలతో ఆయన అనుబంధాలు నాకు స్పష్టంగా తెలియదు. కాని నా ద్రుష్టిలో ఉన్నదంతా ౹టే ఆయన దారితప్పినట్లు ప్రకటించిన వారే దారితిప్ప చెంపలేసుకోగా తను మాత్రం హక్కుల పోరాటం దారిలోనే కొనసాగడం నిజం.

ప్రపంచీకరణ నేపథ్యంలో రాజ్యం రకరకాల రూపాలలో శాసనాలతో ప్రజలను కొల్లగొడుతు న్నపుడు ఆ బహుముఖ దాడిని నిలవరించడానికి బాలగోపాల్ అధ్యయనం అక్కరకు వచ్చింది. ఈ విషయంలో ఆయనది విలక్షణతే. నిరాడంబరుడైన బాలగోపాల్‌ను అవిశయోక్తులతో ముంచెత్తడం కన్నా హక్కుల పోరాటతోనే నివాళులర్పించాలి. ఆయన కృషిని నిరర్థక ప్రస్తావనలతో దారితప్పించే బదులు నిమైన ఆంతర్యాన్ని అర్థం చేసుకుని అర్థవంతంగా ముందుకు తీసుకుపోవాలి.

శనివారంనాటి ప్రశ్నకు జవాబు: పార్లమెంటులో రెండు సభల సంయుక్త సమావేశానికి లోక్‌సభ స్పీకర్ అధ్యక్షత వహిస్తారు.

||వార్త|| 16-10-2009